

# పిల్లల కొరకు బైబిలు

## బహుమతులు

# గిద్యోను యొక్క చిన్న సైన్యము


**వ్రాసిన వారు**: Edward Hughes
**అనువాదము చేసినవారు**: Paul Prabhakar P.
**వివరించిన వారు**: Janie Forest
**దత్తత చేసుకున్న వారు**: Ruth Klassen


**కథ** 15 **నుండ** 60


**www.M1914.org**

***Bible for Children,*** *PO Box 3, Winnipeg, MB R3C 2G1 Canada*



**అనుమతి: ఈ కథను మీరు అమ్మనంత వరకు దీనిని ముద్రించుటకు మరియు అనుకరించుటకు హక్కు కలదు.**


**తెలుగు** Telugu






గిద్యోను తండ్రి యోవాషు అన్య దేవతలకు కట్టిన బలిపీఠమును పడద్రోసి గిద్యోను తనకు బలిపీఠమును కట్టాలని దేవుడు కోరుకున్నాడు. తనవారు తనను చంపుతారని తెలిసినప్పటికీ, అతడు దేవుడు చెప్పిన ప్రకారముగా చేశాడు.



3

దుష్టులైన మిద్యానీయుల మీదికి గిద్యోను ఇశ్రాయేలు సైన్యమును నడిపించాలని దేవుడు కోరుకున్నాడు, కాని అందుకు గిద్యోను భయపడ్డాడు. దేవుడు తనతో ఉన్నాడనుటకు గురుతుగా అతడు దేవునిని ఒక ప్రత్యేకమైన సూచన అడిగాడు. అతడు గొఱ్ఱె బొచ్చును నేలపై ఉంచాడు.



4



అప్పుడు గిద్యోను దేవునితో- "నీవు నాచేత ఇశ్రాయేలీయులను రక్షింపగోరినయెడల నేల అంతయు ఆరియుండగా ఆ గొఱ్ఱె బొచ్చుమీద మాత్రమే మంచుపడులాగున చేయి" అని ప్రార్థించాడు. ఉదయమున లేచి చూచినప్పుడు నేల అంతయు పొడిగా ఉండి గొఱ్ఱె బొచ్చుమీద మాత్రమే మంచుపడింది.

5

గిద్యోను అనుమానం ఇంకా తీరలేదు. మరొకసారి దేవునితో- "నేల అంతటిమీద మంచు పడి గొఱ్ఱె బొచ్చు మాత్రమే పొడిగా ఉండేలాచేయి" అన్నాడు. ఇప్పుడు నేల అంతా తడిగా ఉండి గొఱ్ఱె బొచ్చు మాత్రమే పొడిగా ఉంది.



6

గిద్యోనుతో ముప్పై రెండువేల మంది సైన్యముతో యుద్ధమునకు బయలుదేరాడు. కాని వారిలో మూడు వందలమంది మాత్రమే యుద్ధమునకు వెళ్ళాలని దేవుడు గిద్యోనుకు ఆజ్ఞాపించాడు. మా బాహుబలము మాకు రక్షణ కలుగజేసినదనుకొని వారు అతిశయపడతారని దేవుడు ఎక్కువమందిని యుద్ధమునకు అనుమతించలేదు. దేవుడొక్కడే ఇశ్రాయేలీయులను కాపాడి రక్షింపగల సమర్థుడు.




7

ఇంకనూ గిద్యోను భయపడుట చూచి దేవుడు మిద్యానీయుడొకడు కనిన కలను తన చెలికానికి వివరిస్తుండగా దానిని గిద్యోను వినేలా చేశాడు. ఆ కలలో ఒక యవల రొట్టె మిద్యానీయుల దండులో దొర్లి మిద్యాను గుడారమును నాశనము చేయడం ఆ మిద్యానీయుడు చూచాడు.



8













గిద్యోను యొక్క చిన్న సైన్యము

ఈ కథను మనము బైబిలులో

న్యాయాధిపతులు **6-8** అధ్యాయములు

అధ్యాయములలో చూడగలము

"నీ వాక్యములు వెల్లడి అగుటతోడనే వెలుగుకలుగును"
కీర్తనలు 119:130

దేవునికి తెలుసు మనము చెడుపనులు చేససిమున్నాము అని, ఆయన వాటిని పాపము అని పిలుస్తాడు. పాపము వలన వచ్చు జీతము మరణము.

దేవుడు మనలను బహుగాప్రేమించి మనపాపములకు బదులుగా తన కుమారుడైన యేసును సిలువపై మరణించుట కొరకును మరియు మన పాపముల కొరకు శిక్షను భరించుటకును పంపబడెను. యేసే సజీవుడై పరలోకమునకు తిరిగి వెళ్ళెను. ఇప్పుడు మన పాపమును దేవుడు క్షమించును.

నీపాపములనుంచి వెనుతిరగాలి అనుకుంటె, దేవునితో ఈలాగ్గున చెప్పుము: ప్రియమైన దేవా, యేసు నా కొరకు మరణించి తిరిగి సజీవుడైనావని నేను నమ్ముచున్నాను. దయచేసి నాజీవితములోనికి రమ్ము మరియు నాపాపములను క్షమించుము ఆ విదముగా నేను కొత్త జీవితమును పొందెదను. మరియు సదాకాలము నీతో ఉండెదను నేనీ బిడ్డగా జీవించుటకు సహాయము దయచేయుము దేవా. ఆమెన్. యోహాను 3:16

ప్రతీ రోజు బైబిల్ చదివి దేవునితో మాట్లాడుము!